ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విత్త వనరులు

వ్యవసాయరంగం అభివృద్ధికి విత్త వనరులు ఎంతో ప్రాముఖ్యతను కలిగిఉన్నాయి. సకాలంలో అవసరమైనంత మేరకు వ్యవసాయదారులకు విత్తవనరులు అందించాలి. వడ్డీ వ్యాపారస్తుల కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించడానికి ప్రభుత్వపరంగా సంస్థాగతమైన పరపతి సహాయాన్ని రైతులకు అందిస్తున్నారు. రైతులకు ఎంత మేరకు రుణాలివ్వాలి అనే విషయంలో స్వల్పకాల రుణాలు(కాల పరిమితి ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు ఉండేవి), మధ్యకాలిక రుణాలు (కాల పరిమితి 2 నుంచి 5 ఏళ్లలోపు చెల్లించవలసినవి), దీర్ఘకాలిక రుణాలు (కాల పరిమితి 15 నుంచి 20 ఏళ్లలోపు చెల్లించవలసినవి) అనే 3 రకాలైన పరపతి సౌకర్యాలు ప్రభుత్వ బ్యాంకులు, సహకార వ్యవస్థల ద్వారా సమకూర్చుతున్నారు.

మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 5819 బ్యాంకు శాఖలలో గ్రామీణ బ్రాంచీలు 2829 వరకు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 శాతం వడ్డీకే పంట రుణాలను రైతాంగానికి అందిస్తుంది.

మూడు అంచెల సహకార వ్యవస్థ ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణాలు ఇవ్వ డానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆప్కాబ్ ఆధ్వర్యంలో 22 జిల్లా సహకార బ్యాంకులు 2940, ప్రాథమిక సహకార సంఘాలు ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను రైతాంగానికి అందిస్తున్నారు. 2007-08 నాటికి రూ. 4000 కోట్లను వ్యవసాయరంగానికి అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. 2007-08లో అదనంగా 3 లక్షల మంది వ్యవసాయదారులకు రుణ పరపతి సహాయాన్ని కల్పించాలని నిర్ణయించారు. 40 లక్షలకు పైగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసి రూ. 195 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఏకగ వాక్ష పరపతి పంపిణీ విధానం ద్వారా వ్యవసాయదారులకు పరపతులు ఒకే చోట కల్పించడానికి ఏర్పాటు చేశారు. ఈ సింగిల్ విండో విధానాన్ని స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అని వ్యవహరిస్తున్నారు.

పై పట్టికను గమనిస్తే మొత్తం వ్యవసాయ పరపతుల్లో వాణిజ్య బ్యాంకుల వాటా 63.60 శాతం, రీజినల్ రూరల్ బ్యాంకుల వాటా 16.8 శాతం, సహకార సంఘాల వాటా సగటున 19.7 శాతంగా ఉన్నాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యులకు 41.02 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేశారు. చిన్న నీటిపారుదలకు, సాంకేతిక బిందుసేద్యాలకు, డైరీ ఉత్పత్తులకు రైతులు పరపతులు పొందుతున్నారు. ప్రొఫెసర్ వైద్యనాథన్ సిఫార్సుల మేరకు ప్రైమరీ అగ్రికల్చరల్ కమిటీల సంఖ్యను 4465 నుంచి 2940కు కుదించారు.

జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డ్) 1982లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి రుణాలిచ్చే అన్ని రకాల సంస్థలకు రీఫైనాన్స్ సౌకర్యాన్ని సహకార బ్యాంకులు, ఆర్ఆర్‌బీలకు అందిస్తుంది. అదేవిధంగా రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) రాష్ట్ర సహకార బ్యాంకులకు బ్యాంకురేటు కన్నా రెండు శాతం తక్కువగా రుణాలనిస్తుంది. స్టేట్ బ్యాంక్ 5000 పైగా గ్రామాలను దత్తత తీసుకొని గ్రామదత్తత పథకం పేరుతో గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయదార్లకు రుణ సహాయాన్ని అందిస్తుంది. ఆంధ్రా బ్యాంకు దేశంలోనే మొట్టమొదటిసారిగా పంట రుణాలను వ్యవసాయదారులకు ఏటీఎం కార్డుల ద్వారా అందుకునే అవకాశం కలిగించింది. ఈ బ్యాంకు మరొక వినూత్న ప్రయోగం 'పట్టాభి అగ్రికార్డు'. దీని ద్వారా వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం వ్యవసాయ భూమి ఆధారంగా పంటలకు రుణ సౌకర్యం కలిగిస్తున్నారు. అసోసియేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అంచనాల ప్రకారం మన రాష్ట్రం ఆర్థిక గణాంక విభాగం అంచనాల ప్రకారం ఏటా వ్యవసాయరంగానికి ఇచ్చే రుణాలు రూ. 80 వేల కోట్లకు పైగా ఉంటున్నట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 1998-2006ల మధ్య వ్యవసాయ రంగానికి బ్యాంకులు అందజేసిన రుణాలు 200 శాతానికి పైగా పెరిగాయని అంచనా.

2007-08లో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరపతులు అందిస్తున్న సంస్థలు (కోట్ల రూపాయల్లో)

పరపతి అందించే సంస్థలు	క్రాప్ లోన్స్	అగ్రికల్చర్ టర్మ్ లోన్స్	మొత్తం
కో-ఆపరేటివ్ సొసైటీలు	3405	1054	4459
ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు	2901	896	3797
వాణిజ్య బ్యాంకులు	10994	3400	14394
మొత్తం	**17300**	**5350**	**22650**

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ పరపతి కోసం సహకార రంగంలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   ఎ) ఏపీ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు
   బి) రాష్ట్ర మార్ట్‌గేజ్ బ్యాంకు
   సి) నాబార్డ్
   డి) రాష్ట్ర అగ్రికల్చర్ బ్యాంకు
2. గ్రామ స్థాయిలో ఉండే సహకార బ్యాంకులను ఏమని అంటారు?
   ఎ) ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీలు (PACs)
   బి) రీజినల్ రూరల్ బ్యాంకులు
   సి) ప్రైమరీ రూరల్ బ్యాంకులు
   డి) ఏదీ కాదు

3. ప్రభుత్వమే రైతులకు నేరుగా వ్యవసాయ పర పతి సౌకర్యాలను కల్పించడంలో ముఖ్యోద్దేశం?

ఎ) వ్యవసాయరంగాన్ని ప్రాధాన్యతా రంగం గా గుర్తించడం వల్ల

బి) వడ్డీ వ్యాపారస్తుల నుంచి రైతులకు విముక్తి సాధించడం

సి) ఎ, బి డి) ఏదీకాదు

4. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామీణ బ్యాంకు బ్రాంచీలు?

ఎ) 5819 బి) 2829 సి) 2500 డి) 1900

5. మూడంచెల సహకార పరపతి వ్యవస్థలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బ్యాంకు?

ఎ) జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

బి) ప్రైమరీ బ్యాంకు

సి) భూమి తనఖా బ్యాంకు డి) ఏదీ కాదు

6. రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య?

ఎ) 30 లక్షలు బి) 40 లక్షలు పైగా

సి) 50 లక్షలు డి) 60 లక్షలు పైగా

7. వ్యవసాయ పరపతులు అందించడంలో వివిధ బ్యాంకులు ర్యాంకుల వారీగా ఈ విధంగా ఉన్నాయి?

ఎ) వాణిజ్య బ్యాంకులు, ఆర్ఆర్‌బీలు, సహకార సంఘాలు

బి) ఆర్ఆర్‌బీలు, వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు

సి) సహకార సంఘాలు, ఆర్ఆర్‌బీలు, వాణిజ్య బ్యాంకులు

డి) వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు, ఆర్ఆర్‌బీలు

8. నాబార్డ్ ప్రత్యేకత?

ఎ) ఇది జాతీయ స్థాయిలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి తోడ్పడే అపెక్స్ బ్యాంకు

బి) వ్యవసాయ పరపతినిచ్చే బ్యాంకులకు రీ ఫైనాన్స్ చేయడం

సి) ఎ, బి డి) ఆర్‌బీఐకు రుణాలనిస్తుంది

9. 'పట్టాభి అగ్రికార్డు' ప్రత్యేకం?

ఎ) వ్యవసాయ పంటలకు రుణ సౌకర్యం

బి) రైతులకు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం

సి) ఇది ఆంధ్రా బ్యాంకు కార్డు

డి) పైవన్నీ

జవాబులు	1	2	3	4	5	6	7	8	9
	A	A	C	B	A	B	A	C	D